01ATP17F_01ATP17F.qxd 17-12-2025 PM 11:03 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 18 డిసెంబర్ 2025 పేజీలు : 04

సివిల్ సర్వీస్ పరీక్ష ఫలితాల్లో మెరిసిన అనంత ఆణిముత్యం

ఐ.ఇ.ఎస్ లో దేశంలోనే 22వ ర్యాంకు సాధించిన హరికృష్ణ ప్రసాద్

అనంతపురం, డిసెంబర్ 17,(ప్రభాతవార్త బ్యూరో)

దేశవ్యాప్తంగా నిర్వహించిన సివిల్ సర్వీస్ ఫలితాల్లో అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లా కుర్రాడు అత్యుత్తమ ర్యాంకు సాధించి చరిత్ర సృష్టించారు. ఆత్మకూరు మండలం సిద్దిరాంపురం గ్రామానికి చెందిన తాళ్లూరు హరికృష్ణ ఈ ఏడాది ప్రకటించిన సివిల్ సర్వీస్ పరీక్ష ఫలితాల్లో ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీస్ (ఐ ఈ ఎస్)లో 22 ర్యాంక్ సాధించడం విశేషం. హరికృష్ణ ప్రసాద్ ఐ ఈ ఎస్ లో మంచి ర్యాంకు సాధించడం పట్ల ప్రజల్లో వ్యక్తం అవుతోంది. రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం సిద్దిరాంపురం గ్రామానికి చెందిన సామాన్య రైతు కుటుంబం హరికృష్ణ ప్రసాద్ జన్మించారు. తల్లిదండ్రులు తాల్లూరు నిర్మల,తాల్లూరు వెంకటేశ్వర ప్రసాద్ దంపతులకు హరికృష్ణ ప్రసాద్ జన్మించారు. చిన్నప్పుడు నుంచి కష్టపడి చదివి చదువులో రాణించారు. ఐఐటి, ఢిల్లీ నుంచి గ్రాడ్యుయేషన్ తీసుకున్నారు. ప్రస్తుతం చిత్తూరు జిల్లా కుప్పంలో ఆర్.డబ్ల్యూ.ఎస్ శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తున్నారు.. హరికృష్ణ ప్రసాద్ కు దేశవ్యాప్తంగా నిర్వహించిన సివిల్ సర్వీస్ పరీక్షల్లో మంచి ర్యాంకు రావడం పట్ల అనంతపురం, చిత్తూరు జిల్లాలకు సంబంధించి అధికారులు, అనధికారులు వర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతపురం జిల్లాకు సంబంధించిన హరికృష్ణ ప్రసాద్‌కు సివిల్ సర్వీస్‌లో మంచి ర్యాంకు వచ్చిందని సమాచారం తెలిసి కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు హర్షం వ్యక్తం చేయడంతో పాటు హరికృష్ణ ప్రసాద్‌కు ఫోన్ చేసి అభినందించారు.. అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో ఓ రైతు కుటుంబంలో పుట్టి దేశవ్యాప్తంగా జరిగిన సివిల్ సర్వీస్ పరీక్షల్లో ఐఈ ఎస్ లో 22 ర్యాంకు రావడం అనంతపురం జిల్లాకి గర్వకారణం అని ఎమ్మెల్యే సురేంద్రబాబు అభిప్రాయపడ్డారు.

హరికృష్ణ ప్రసాద్

రవాణా శాఖ అధికారులమని నల్లబండల ట్రాక్టర్ల నుంచి డబ్బులు వసూలు

- డబ్బులు ఇవ్వకపోతే ట్రాక్టర్ సీజ్ చేస్తామని బెదిరింపు
- డ్రైవర్‌ను చితకబాది బలవంతంగా రూ.5 వేలు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్న వైనం
- సంఘటన ఆలస్యంగా వెలుగులోకి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త

నల్లబండలు రవాణా చేస్తున్న ట్రాక్టర్ల వద్ద నుంచి రవాణా శాఖ అధికారులమని చెప్పి డ్రైవర్‌ను చితకబాది ట్రాక్టర్ సీజ్ చేస్తామని బెదిరించి బలవంతంగా 5 వేల రూపాయల నగదును ఫోన్ పే ద్వారా తన అకౌంట్‌లోకి బదిలీ చేయించుకున్న వైనం తాడిపత్రి మండలం సజ్జలదిన్నె పారిశ్రామికవాడ వద్ద చోటు చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం బెలుం గ్రామం నుంచి తాడిపత్రి సమీపంలోని సజ్జలదిన్నె, చుక్కలూరు రోడ్డు పారిశ్రామికవాడలకు ప్రతిరోజు ట్రాక్టర్ల ద్వారా నల్లబండలు లోడ్ చేసుకొని ఆయా పరిశ్రమలకు రవాణా చేస్తుంటారు. తాడిపత్రి ప్రాంతంలో ఒకప్పుడు దాదాపు 1800 నల్లబండల పరిశ్రమలు ఉండేవి. ప్రస్తుతం గిరాకీ లేకపోవడంతో దాదాపు 60 శాతంపైగా పరిశ్రమలు మూతపడ్డాయి. తాడిపత్రి ప్రాంతంలోని నల్లబండల పరిశ్రమలకు ముడిసరకు కర్నూలు జిల్లా నుంచి దిగుమతి అవుతూ ఉంటుంది. తాడిపత్రి ప్రాంతంలో ఉన్న పాలిషింగ్ యూనిట్లు నల్లబండలను ప్రాసెస్ చేసి కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, తెలంగాణ తదితర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటారు. గత ప్రభుత్వంలో రాయల్టీ ధర పెంచడంతో పాటు వసూలు చేసే అధికారం ప్రైవేట్ కంపెనీలకు కట్టబెట్టారు. ప్రైవేట్ కంపెనీ వారు తాడిపత్రి చుట్టుపక్కల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ముక్కు పిండి డబ్బులు వసూలు చేసేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నల్లబండల ఫ్యాక్టరీల యజమానుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకు వెళ్లడంతో సదలింపు ఇవ్వడం జరిగింది. కర్నూల్ జిల్లా నుంచి ముడిసరుకును రాత్రి సమయాల్లో ఫ్యాక్టరీలకు తరలిస్తూ ఉంటారు. దీన్ని అదునుగా భావించిన కొంతమంది రవాణాశాఖ అధికారులమని చెప్పి తెల్లవారుజామున ట్రాక్టర్లను ఆపి ఆర్టీఓ పక్కన ఉన్నారు, మీ ట్రాక్టర్లలో అధికలోడు ఉంది, జరిమానా 60 వేల రూపాయలు విధిస్తారని డబ్బులు వసూలు చేస్తున్నారు. గత 7 రోజుల క్రితం ఒక ట్రాక్టర్‌ను ఆపి ఆర్టీఓ పక్కన ఉన్నారు మీ ట్రాక్టర్‌లో రెండు టన్నులు అధికంగా ఉంది సార్ వద్దకు వెళితే కేసు రాసి 60 వేల రూపాయలు జరిమానా విధిస్తారని ఓ ఖాకీ యూనిఫాంలో ముసుగు ధరించిన వ్యక్తి ట్రాక్టర్ డ్రైవర్‌తో చెప్పారు. ట్రాక్టర్ డ్రైవర్ సార్ మా ట్రాక్టర్‌లో కెపాసిటికి సరిపడ లోడు మాత్రమే ఉంది మీరు తనిఖీ చేసుకోవచ్చని చెప్పగా నాకే ఎదురు చెబుతావా అంటూ డ్రైవర్‌ను చితకబాది డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేస్తానని బెదిరించాడు. నీ దగ్గర ఎంత మొత్తం ఉందని చెప్పగా అకౌంట్‌లో 5 వేల రూపాయలు ఉన్నాయని డ్రైవర్ చెప్పడంతో తన యూపిఐ నెంబర్‌కు ఆ డబ్బును ట్రాన్స్‌ఫర్ చేసుకొని ట్రాక్టర్‌ను వదిలివేశారు. జరిగిన విషయాన్ని ప్రభాతవార్త రవాణాశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా తాము ఎవరు తనిఖీలకు వెళ్లలేదని జరిగిన సంఘటనపై విచారణ చేస్తామని పేర్కొన్నారు. ప్రతిరోజు వందలాది డాక్టర్లు తాడిపత్రి పారిశ్రామిక వాడకు నల్లబండలు తరలిస్తుండడంతో అక్రమార్కులకు రవాణశాఖ అధికారుల పేర్లు చెప్పి డబ్బులు వసూలు చేయడం ఆందోళన కలిగిస్తుంది. అటువంటి వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకొని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని నల్లబండల ట్రాక్టర్ యజమానులు కోరుతున్నారు.



5 వేల రూపాయలను ట్రాన్స్‌ఫర్ చేసుకున్న దృశ్యం

పార్టీ బలోపేతానికి అందరూ కలసి కట్టుగా పనిచేద్దాం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధిద్దాం. - దుర్గంలో వైసీపీకి ఎదురు దెబ్బ - అభివృద్ధి చూసి టీడీపీలోకి వైసీపీ నాయకులు చేరారు
- వైసీపీ ప్రభుత్వంలోనే విచ్చలవిడిగా బెల్ట్ షాపులు, కర్ణాటక మద్యం స్వంత పార్టీ నాయకుల పొలాల్లో నెమలి మాంసం పెట్టి కేసులు పెట్టించిన ఘనత వైసీపీదే

వైసిపి బీసీ నాయకుడు దురదకుంట దోణస్వామి టిడిపిలో చేరుతున్న దృశ్యం, ఎమ్మెల్యేను సన్మానించి కురుబ సాంప్రదాయ బద్ధంగా గొర్రె పిల్లను బహుకరిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, డిసెంబర్ 17 ప్రభాత వార్త :

కళ్యాణదుర్గం వైసీపీకి మరో బిగ్ షాక్ తగిలింది. బీసీ సామాజిక వర్గానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడితో పాటు వైసీపీ ఎంపీటీసీ, మరో ముగ్గురు వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం కండువా కప్పుకున్నారు..రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ గారి సారాధ్యంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుంటే కళ్యాణదుర్గం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిలో తాము కూడా భాగస్వాములు అవ్వాలనే ఉద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీలోకి వైసిపి బీసీ నాయకుడు, కురుబ దొణస్వామి, వేపలపర్తి ఎంపీటీసీ నాగభూషణ, కనకూరు రవి, పోలేపల్లి వడ్డే తిమ్మప్ప, పొబ్బర్లపల్లి ఆనంద్ లు పెద్ద ఎత్తున అనుచరులు, నాయకులతో కలసి బైక్ ర్యాలీగా వచ్చి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చేతుల మీదుగా ప్రజావేదికలో పసుపు కండువా కప్పుకుని తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా దొణస్వామి మాట్లాడుతూ 30 ఏళ్లుగా కాంగ్రెస్, వైసీపీ పార్టీలో పనిచేసిన తమకు పార్టీలో సరైన గౌరవం ఇవ్వకపోవడం, ఇంచార్జ్ పక్కన మాటలు చెప్పే వారికి పదవులు ఇవ్వడం, మమ్మల్ని గుర్తించకపోవడం తమను ఎంతో దిగజార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్యాణదుర్గంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చేస్తున్న అభివృద్ధి, సామాన్య ప్రజల పట్ల చూపిస్తున్న సానుకూల వైఖరిని చూసి, తెలుగుదేశం పార్టీలోకి చేరామని, తమ శక్తివంచన లేకుండా పార్టీ బలోపేతానికి నాయకులతో కలసి పనిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలోనే విచ్చలవిడిగా నాసిరకం మద్యం సరఫరా చేసి ఎంతో మంది రోడ్డున పడేలా చేశారని, అలాగే నాసిరకం మద్యం కారణంగా కర్ణాటక మద్యం గ్రామాల్లో బెల్టు షాపుల రూపంలో విచ్చలవిడిగా అమ్మించిన ఘనత వైసీపీ నాయకులదేనని, ఆ మధ్యాన్ని కూడా ఉపయోగించి ఎంతో మంది మీద కక్షయ సాధింపు చేశారని అన్నారు. స్వంత డిస్టిలరీస్ ద్వారా మధ్యాన్ని దుకాణాలకు సరఫరా చేసి అందులో కూడా ఎక్కడా కూడా ఆన్లైన్ పేమెంట్ అనేది లేకుండా కేవలం నగదు రూపంలో వసూలు చేసి ఆసొమ్మంతా జగన్ తన ప్యాలెస్ కు తరలించాడన్నారు..స్వంత పార్టీ నాయకుడని కూడా చూడకుండా ఒక రైతు అయిన దొణస్వామి పొలంలో నెమలి మాంసం పెట్టించి కేసులు పెట్టి జైల్లో పెట్టించి అతడిని వారి కుటుంబ సభ్యులను హింసించిన ఘనత అప్పటి మంత్రిదని, కళ్యాణదుర్గంలో అన్ని కులాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే కనకదాస సర్కిల్, వాల్మీకి సర్కిల్ రాబోయే రోజుల్లో అంబేద్కర్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, బలిజ కల్యాణమంటపం, శ్రీకృష్ణ భవనం, మిగిలిన కులాల వారికి కూడా పదవి కాలం పూర్తయ్యే లోపు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు..పార్టీలోకి చేరిన నాయకులకు కూడా సమాన ప్రాధాన్యత ఉంటుందని, అందరి నాయకులతో కలసి పార్టీ బలోపేతం చేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధించేలా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ వెంకటేషులు, మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, సీనియర్ నాయకులు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, దురదకుంట గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

2047 విజన్ ప్రణాళికలు పటిష్టంగా అమలు చేస్తున్నాం

జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ దృశ్యం

శ్రీ సత్యసాయి జిల్లా, డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీ సత్యసాయి జిల్లాను రంగాల్లో సమగ్ర అభివృద్ధి పరిచేందుకు 2047 విజన్ ప్రణాళికలను పటిష్టంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ .శ్యాం ప్రసాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వివరించారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరుగుతున్న 5వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశాలు, ఆశయాల మేరకు సుపరిపాలన, సుస్థిరాభివృద్ధి, జీఎస్డీపీ లక్ష్యాలు, కీ పార్ఫెమెన్స్ ఇండికేటర్లు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలలో లక్ష్యం మేరకు వందశాతం ప్రగతి సాధనకు కృషి చేయడం జరుగుతోందన్నారు. గత నవంబర్ మాసంలో 16 నుంచి 23 వరకు రాష్ట్ర పండుగగా ప్రకటించిన భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలను రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల బృందం,ఉన్నతాధికారుల స్వీయ పర్యవేక్షణలో ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శత జయంతి ఉత్సవాలలో దాదాపు 8.50 లక్షల మంది పాల్గొన్నారని, శ్రీసత్యసాయి జిల్లా కీర్తిని ప్రపంచానికి చాటడంలో ముఖ్యమంత్రి అందించిన సహకారానికి ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం జన సమర్థం పోర్టల్ ప్రారంభించిందని, అందులో ఒకసారి రైతు ఈకేవైసీ పూర్తి చేసుకుంటే వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధకం, సూర్యఘర్ తదితర ప్రభుత్వ పథకాలపై ఏ రుణం మంజూరు చేయాలన్న ఒకటే ఫ్లాట్ ఫారం నుంచి మంజూరు చేయడానికి వీలవుతుందన్నారు. దీనిని మన రాష్ట్రంలోని జిల్లాలలో కూడా అమలు పరిచే విధంగా పరిశీలన చేయాలని ముఖ్యమంత్రికి కలెక్టర్ విన్నవించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలలో ప్రజాసానుకుల అవగాహన పెంచేందుకు కూడా జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా సమగ్ర అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, అమలు చేయాల్సిన ప్రణాళికలు, కార్యాచరణ కార్యక్రమాలపై కూడా కలెక్టర్ ముఖ్యమంత్రికి సమగ్రంగా వివరించారు. ఈ సదస్సులో ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు, చీఫ్ సెక్రటరీ, ఆయా శాఖల ప్రధాన కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కష్టాన్ని గుర్తిస్తా..

- ప్రజా స్వామ్యం గురించి మాట్లాడే అర్హత వైఎస్ఆర్‌సిపికి లేదు - విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు, నాయకులు ,విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, డిసెంబర్ 17 ప్రభాతవార్త

పార్టీ కష్ట కాలంలో ఉన్నఎప్పుడు పార్టీ జెండా మోసిన కార్యకర్తల కష్టాన్ని గుర్తిస్తానని, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మదనపల్లి రోడ్డులో ఉన్న పివిఆర్ ఫంక్షన్ హాల్‌లో టీడీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలు తనపై ఎంతో నమ్మకం ఉంచి ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. ఇందుకు నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. టీడీపీ కార్యకర్తలు నాయకులు సొంత లాభం మానుకుని గ్రామాభివృద్ధి కోసం పని చేయాలని కార్యకర్తలు, కష్ట నష్టాల్లో తోడుగా ఉంటానని, తెలుగుదేశం పార్టీ కూడా అంతేస్థాయిలో ఉంటుందని కార్యకర్తలకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల్లోకి ప్రతి కార్యకర్త తీసుకెళ్లాలని సూచించారు. తన 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో ఒడి దుడుకులు, ఇబ్బందులు ఎదుర్కొని ఎదురొడ్డి టీడీపీ జెండా నిలబెట్టానని ఆ కష్ట కాలంలో అండగా నిలిచిన కార్యకర్తల కష్టాన్ని మరిచిపోనన్నారు. నామీద కేసులు ఉన్నాయని పది సంవత్సరాలుగా పదే పదే మాట్లాడిన వ్యక్తులకు సమాధానం ఇస్తున్నా..జగన్‌మోహన్‌రెడ్డికి, ఆ పార్టీ నాయకులకు దమ్ము, ధైర్యం ఉంటే న్యాయస్థానంలో పిటీషన్ వేయాలని సలహా ఇస్తున్నానన్నారు. ఎన్నికల ముందు న్యాయ స్థానంలో నాపై ఉన్న కేసును పరిష్కారం చూపాలని తానే స్వయంగా అడిగానని గుర్తు చేశారు. కోర్టు తీర్పు అనంతరం ఎన్నికల్లో నిలబడి విజయం సాధించానని, కేసులు, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత వైసిపికి లేదన్నారు. కేసులు చూసి భయపడే వ్యక్తులు కాదని నీలాగ భయపడి ఊర్లు వదిలి పారిపోలేదని, నోటికి వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోనన్నారు. సొంత చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి వైఎస్‌జగన్ అని, వైఎస్ వివేకా హత్య కేసులో నిజమైన దోషులను శిక్షించాలని వైఎస్.సునీతమ్మ చేస్తున్న పోరాటానికి పూర్తి స్థాయిలో ఆమెకు మద్దతు ఇస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పివి పవన్‌కుమార్‌రెడ్డి, స్వచ్ఛాంధ్ర కమిషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా బాహుద్దీన్, టిడిపి మున్సిపల్ వైస్ చైర్మన్లు రాజశేఖర్ ఆచారి, టిడిపి పట్టణ అధ్యక్షులు దైమండ్ ఇర్ఫాన్, మున్సిపల్ కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై లఘు చిత్రం రీల్ పోటీ

-అనంత సుస్థిర వ్యవసాయ వేదిక కన్వీనర్ వై.వి.మల్లారెడ్డి

అనంతపురం బ్యూరో, డిసెంబరు 17 ప్రభాతవార్త

అనంత సుస్థిర వ్యవసాయ వేదిక ఆధ్వర్యంలో చిరుధాన్యాల యొక్క వివిధ అంశాలపై 60 సెక్షన్ల లఘు చిత్రం (షార్ట్ ఫిల్మ్) రీల్ తయారీ పోటీలను నిర్వహించడం జరుగుతోందని ఆసక్తిగలవారు పాల్గొనాలని వేదిక కన్వీనర్ వై.వి.మల్లారెడ్డి కోరారు. బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వై.వి.మల్లారెడ్డి మాట్లాడుతూ చిరుధాన్యా లను పెంచడం, చిరుధాన్యాల విలువ జోడింపు, చిరుధాన్యాల యొక్క పంట/వంటకాలు, చిరుధాన్యాల వినియోగం–ఆరోగ్య ప్రయోజనాలు, చిరుధా న్యాల యొక్క వినూత్న మార్కెటింగ్ అంశాల్లో ఏదో ఒక అంశంపై లఘు చిత్రం రీల్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. రీల్స్‌ను తెలుగు, హిందీ, ఇంగ్లీషులో తయారు చేయవచ్చన్నారు. అన్ని వయసుల వారు పాల్గొన వచ్చని, అయితే ప్రతి వ్యక్తి ఏదైనా ఒక భాషలో, ఒక అంశంమీద మాత్రమే సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఆడియో, వీడియో ఫైల్ ఎంపీ4 ఫార్మెట్ లో ఉండాలన్నారు. ఈ ఎంట్రీలను, ఫైళ్లను ఈనెల 22వ తేదీ మధ్యాన్నం 12 గంటలులోగా సమర్పించాల్సి ఉం టుందన్నారు. ప్రతి కేటగిరిలో మొదటి రెండు ఎంట్రీలకు 2026 జనవరి రెండవ వారంలో అనంతపురంలో జరిగే మిల్లెట్ మేళా యొక్క మూడవ ఎడిషన్‌లో ప్రశంసా పత్రం ఇవ్వ డం జరుగుతుందన్నారు. అన్ని రీల్స్, షార్ట్ ఫిల్మ్‌లను మూడు రోజుల పాటు వేదికవద్ద ప్రదర్శించి సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తామని వై.వి.మల్లారెడ్డి వివరించారు.

అనంత సుస్థిర వ్యవసాయ వేదిక కన్వీనర్ వై.వి.మల్లారెడ్డి

అయిదేళ్ల చిన్నారిపై అఘాయిత్యం దారుణం

ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడే వారిని చట్ట పరిధిలో కఠినంగా శిక్షించాలి - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

పెనుకొండ, డిసెంబర్ 17 (ప్రభాతవార్త)

అయిదేళ్ల చిన్నారిపై యువకుడు అఘాయిత్యానికి పాల్పడడంపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాలికకు మెరుగైన చికిత్స అందజేయాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ను ఫోన్ లో ఆదేశించారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటనను బుధవారం విడుదల చేశారు. కొత్తచెరువు మండలం నాగిరెడ్డి గ్రామంలో అయిదేళ్ల చిన్నారిపై 17 ఏళ్ల యువకుడు అత్యాచారానికి పాల్పడడం దారుణమన్నారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. బాలికకు మెరుగైన వైద్యమందించాలని ఎస్పీ సతీష్ కుమార్ కు మంత్రి ఆదేశించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా అండగా ఉంటామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వారి స్నేహితులు, దిన చర్యలపై ఓ కన్నేసి ఉంచాలన్నారు. ముఖ్యంగా తోటి విద్యార్థి నులు, మహిళల పట్ల గౌరవప్రదంగా మెలిగేలా మగ బిడ్డలకు నైతిక విలువలు బోధించాలన్నారు. మహిళల పట్ల అనుచితంగా వ్యవహరించే వారిపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని ఆ ప్రకటనలో మంత్రి సవిత తెలిపారు.

మాట్లాడుతున్న మంత్రి సవిత.

దేశం కోసం సైన్యంలో చేరడం గొప్ప విషయం

కొత్తగా ఆర్మీలో చేరిన సైనిక యువతను అభినందించి, సన్మానించిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, డిసెంబర్ 17 ప్రభాతవార్త :

ఆర్మీకి ఎంపికైన సైనికులను అభినందిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

దేశం కోసం పనిచేయాలన్న తపన, అంకితభావం యువతలో ఉండటం చాలా గొప్ప విషయమని, ఇలాగే మన ప్రాంతంలో మరింత మంది యువత దేశ సేవకోసం ముందుకు రావాలని, సైన్యంలో చేరి దేశ భద్రత కోసం పనిచేయాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆకాంక్షించారు. బుధవారం ప్రజావేదికలో కళ్యాణదుర్గం ఒంటిమిద్దిలో ఉన్న ఎస్ ఎల్ ఎన్ డిఫెన్స్ అకాడమి నుంచే 23 మంది ఆర్మీకి సెలెక్ట్ అవ్వడంతో కొత్త సైనికులు ఎమ్మెల్యే సురేంద్రబాబును కలిశారు. కళ్యాణదుర్గం డిఫెన్స్ అకాడమి నుంచి ఆర్మీకి నవీన్ కుమార్, పురందర్, ఆజయ్, ఫణికుమార్, జగన్, చందు, విజయ్, జనార్ధన్, చిన్న రాయుడు, రమేష్, శ్రీకాంత్, సింహాద్రి, హేమంత్, వంశీ, వెంకటేషులు, రాజశేఖర్, మల్లికార్జున, మహ్మద్ బాషా, రఘు నాయక్, విష్ణు తేజ నాయక్, బాలు, గణేష్ ఎంపిక కావడం ప్రశంసనీయమని, మిఠాయి తినిపించి సాలవుల కప్పి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సన్మానించారు. అనంతరం కృతజ్ఞతగా నూతన సైనికులు ఎమ్మెల్యే సురేంద్రబాబును సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సురేంద్రబాబును సన్మానిస్తున్న సైనికులు

సమన్వయ లోపంతో మండల వైసీపీలో బీటలు

పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్న ముఖ్య నాయకులు

మండలంలో మసకబారుతున్న వైఎస్ఆర్‌సిపి

టిడిపి కండువా కప్పుకున్న వేపులుపర్తి ఎంపీటీసీ బూశ

బ్రహ్మ సముద్రం డిసెంబర్ 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని పలుగ్రామాల యందు వైఎస్ఆర్సి పి మసకబారుతున్నది మండలంలోని పలువురు వైసిపి నేతలు అసమ్మతితో పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ దోభూచులాడుతున్నారు కొందరైతే బహిరంగానే మండల అధిష్టానంపై తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేస్తూన్నారు గతంలో ఉషశ్రీ చరణ్ సమన్వయ కర్తగ ఉన్న సమయంలో చూపుతున్న ఆదరణ ప్రస్తుతం ఉన్న నియోజక వర్గం ఇంచార్జీ మాజీ ఎంపీ తలారి రంగయ్య తో ఎకీభావించ లేకపోతునామని లోలోపలే మదనపడుతున్నారు స్తానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీలో నీ స్తానిక నాయకులు కొందరు నేతలు దూరంగా ఉంటూ ఎటుపోవాలో తెలియక అగమ్య గోచరంగా ఉన్నారు కొందరైతే సమన్వయ కర్త రంగయ్య నాయకులను సంప్రదించకుండానే ఏకాభిప్రాయంతో మండల కార్యకలాపాలు పదవులు కట్టబెడుతున్నారన్న బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ ఏర్పడ్డ అప్పటినుండి కళ్యాణదుర్గం సమన్వయకర్తగా తలారి రంగయ్యను నియమించినప్పటినుండి కొందరు మండల నాయకులు ముఖ్య నాయకులు పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ తమ పనేదో తాము చేసుకుంటూ వెళుతున్నారు అప్పటినుండి ఇప్పటివరకు ముఖ్య నాయకులను కలుపుకొని పార్టీని ముందుకు తీసుకెళ్లాల్సిన సమన్వయకర్త వారిని సంప్రదించకపోవడంతో దీనికి తోడు తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు అడ్డం పడుతూ బుధవారం కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు సారథ్యంలో మండలంలోని అత్యధిక జనాభా కలిగిన వేపులపర్తి ఎంపీటీసీ భూసప్ప తెలుగుదేశం పార్టీలో చేరి తెలుగుదేశం కండువా కప్పుకున్నారు మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో వైసిపి నాయకులు సమన్వయకర్త ఒంటెద్దు పోకడాలకు విసుగుచెంది పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో వేపులుపర్తి ఎంపీటీసీ బాటలోని పలువురు నాయకులు ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం ఇప్పటికైనా కార్యకర్తలను కలుపుకొని పోతారా వేచి చూడాలి.

ప్రజా దర్బార్‌కు తరలిరండి

డి.హిరెహాళ్ డిసెంబరు 17 ప్రభాతవార్త

ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈనెల 19న నిర్వహించనున్న ప్రజా దర్బార్ కార్యక్రమంకు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎంపీడీవో దాస్ నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం ఎంపీడీవో ప్రకటన ద్వారా సమాచార అందిస్తూ డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఉత్తమ సమస్యలను ప్రజాదర్ లో విన్నవించుకొని పరిష్కారం పొందాలని ఆయన మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని సమావేశం 10 గంటలకు ప్రారంభమవుతున్నందున అధికారులు 9:30 గంటలకే సభావేదికకు చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, జిల్లా ప్రాదేశిక సభ్యులు, మండల ప్రాదేశిక సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు హాజరు కావాలని ఎంపీడీవో తెలిపారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వైకాపా నేత

లేపాక్షి డిసెంబర్ 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాయనపల్లి గ్రామానికి చెందిన ఎస్సి సెల్ అధ్యక్షులు తిప్పన్న తండ్రి సజ్జప్ప అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం వైకాపా నియోజకవర్గ నేత గుడ్డంపల్లి వేణురెడ్డి గ్రామానికి చేరుకుని సజ్జప్ప పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అతని కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నిసార్ అహ్మద్, వైస్ ఎంపిపి అంజన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గ గ్రీవెన్స్ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, నాయకులు మైదుగోళం రామాంజి, బైరాపురం రవీంద్రారెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న వేణురెడ్డి, తదితరులు

పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డీఎస్పీ

కంబదూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త

మీడియాతో మాట్లాడుతున్న డిఎస్పీ రవిబాబు

కంబదూరు పోలీస్ స్టేషన్ ను డిఎస్పీ రవిబాబు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు కేసుల్లో పట్టుబడిన వాహనాలను, స్టేషన్లో రికార్డులను పరిశీలించి కేసుల పురోగతి గురించి ఎస్సై లోకేష్ ను అడిగి తెలుసుకున్నారు .అనంతరం డీఎస్పీ రవిబాబు మీడియాతో మాట్లాడుతూ వార్షిక తనిఖీల్లో భాగంగా కంబదూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశామన్నారు. మండలంలో నేరాలను అరికట్టడానికి పోలీస్ శాఖ రాత్రింబగళ్లు పనిచేస్తుందని చెప్పారు. డీఎస్పీ వెంట ఎస్సై లోకేష్, ట్రైనీ ఎస్ ఐ సుమన్ తదితర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పాడి రైతులకు సెక్స్ సార్టెడ్ సెమెన్‌పై అవగాహన కల్పించండి

-గర్భకోశ చికిత్స శిబిరాలు పశుసంపద అభివృద్ధికు ముఖ్యమైన అడుగు

-సమీక్షా సమావేశంలో పశు సంవర్ధకశాఖ జేడీ డాక్టర్ పి.ప్రేమ్‌చంద్

ఉరవకొండ, డిసెంబరు 17 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి.ప్రేమ్‌చంద్

పాడి రైతులకు సెక్స్ సార్టెడ్ సెమెన్‌పై అవగాహన కల్పించాలని పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి.ప్రేమ్ చంద్ అన్నారు. పట్టణంలోని పశుసంవర్ధకశాఖ డివ్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో బుధవారం ఉరవకొండ డివిజిన్‌లోని పశు వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించగా ఆయనతోపాటు డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ జి.వెంకటేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెక్స్ సార్టెడ్ సెమెన్ ద్వారా ఏడాదికో దూడ కార్యక్రమం అమలు పద్ధతి, ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పశుగ్రాస సాగు విస్తరణ, పశువుల ఆరోగ్య తనిఖీలు, ఫర్టిలిటీపై చర్చించారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాలు పశుసంవర్ధక రంగ అభివృద్ధికి ఒక ముఖ్యమైన అడుగుగా ఆయన పేర్కొన్నారు. ఫర్టిలిటీ మెరుగుదలకు అవసరమైన చర్యలు, శాస్త్రీయ పశుసంవర్ధన పద్ధతులు ఏడాదికో దూడ అమలు నమూనాలపై రైతులకు స్పష్టంగా తెలియజేయాలన్నారు. పశువులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు, అవసరమైన చికిత్సలు, మినరల్ మిక్చర్, అవసరమైన హార్మోన్ ఇంజక్షన్లు, ఇతర అవసరమైన ఇంజక్షన్లు, టాబ్లెట్లు రైతులకు పూర్తిగా ఉచితంగా అందించాలన్నారు. ఎస్ఎస్ఎస్ ద్వారా ఆడ దూడల ఉత్పత్తి పెంపు సమతుల ఆహారం, ఖనిజ మిశ్రమాల ప్రాముఖ్యత, దిగుబడి ఆధారిత పశుపోషణ పద్ధతులు అమలు గూర్చి మార్గ నిర్దశం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఏ టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్ జి.శ్రీకాంత్, ఉరవకొండ డీడీ డాక్టర్ ఉమామహేశ్వర్, టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

హాజరైన డివిజిన్‌లోని పశు వైద్యులు

రాష్ట్రస్థాయి పోటీల్లో గుత్తి అథ్లెట్ల ప్రతిభ

గుత్తి, డిసెంబర్ 17 ప్రభాతవార్త

హాజీ మలాంగ్ బాబా , రైల్వే ఉద్యోగి కృష్ణ

రాష్ట్ర స్థాయిలో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో గుత్తికి చెందిన ఉద్యోగులు తమ ప్రతిభ కనబరిచారు. దాదాపు 800 మందికి పైగా పాల్గొన్న ఈ పోటీలలో రైల్వే ఉద్యోగి కృష్ణ 400 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణ పతకం సాధించాడు. అదేవిధంగా గుత్తి కోట జెడ్‌పి హైస్కూల్ ఉద్యోగి హాజీ మలాంగ్ బాబా 5 కిలోమీటర్ల నడకపందెంలో రజత పతకంను, జావలిన్ త్రోలో బ్రాంజ్ మెడల్ సాధించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా వివిధ క్రీడా విభాగాల్లో 22 బంగారు పతకాలు, 10 రజత పతకాలు, 7 కాంస్య పతకాలు సాధించారు. దీంతో జిల్లా ఉద్యోగులకు ప్రత్యేక మెమెంటో అందజేశారు. వీరిని పలువురు అభినందించారు.

వైకాపా నేత వేణురెడ్డిని కలిసిన తిరుమల దేవరపల్లి నాయకులు

లేపాక్షి, డిసెంబర్ 17 ప్రభాతవార్త

వేణురెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తిరుమల దేవరపల్లి నాయకులు

హిందూపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నియోజకవర్గ నేత గుడ్డంపల్లి వేణురెడ్డిని తిరు మల దేవరపల్లికి చెందిన వైకాపా నేతలు భాస్కర్, కృష్ణారెడ్డి తదితరు లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పంచాయతీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థితిగతులపై చర్చించారు. పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సంజీవన్న, సుధాకర్, నాగరాజు, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఐదేళ్ల బాలిక పై మైనర్ బాలుడు అత్యాచారయత్నం

కొత్తచెరువు డిసెంబర్ 17 ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం ఐదేళ్ల బాలికపై 17 సంవత్సరాల మైనర్ బాలుడు అత్యాచారయత్నంకు ఒడిగట్టినట్టు ఆలస్యంగా తెలిసింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం ఐదేళ్ల మైనర్ బాలిక ఆడుకుంటుండగా మాయమాటలు చెప్పి చాక్లెట్లు బిస్కెట్లు ఇస్తానని చెప్పి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకువెళ్లి ఆ బాలికపై అత్యాచార య త్నం చేశాడు. ఆ బాలిక తల్లిదండ్రులు పశువులును మేపడానికి వెళ్ళారు తల్లిదండ్రులు ఇంటికొచ్చిన తర్వాత ఆ బాలిక బాధపడు తుండగా జరిగిన విషయం తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది అనంతరం బాలిక యొక్క తల్లిదండ్రులు కొత్తచెరువు పోలీస్ స్టేషన్లో సీఐ జిఎం శంకర్ కు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. అనంతపురం లో ఒక ఆసుపత్రికి బాలికలను తీసుకువెళ్లి చికిత్స చేస్తున్నట్లు తెలిసింది.

80 అడుగుల రోడ్డు విస్తరణ పై ప్రజా సదస్సు

ప్రసంగిస్తున్న మున్సిపల్ చైర్మన్ రమేష్

హిందూపురం డిసెంబర్ 17 ప్రభాతవార్త

హాజరైన స్థానికులు

హిందూపురం మున్సిపాలిటీ అభివృద్ధి చర్యల్లో భాగంగా మేళాపురం తెలుగుతల్లి సర్కిల్ నుంచి ముద్దిరెడ్డిపల్లి, సింగిరెడ్డిపల్లి మీదుగా శిర నేషనల్ హైవే కు వెళ్లే రోడ్డును 80 అడుగుల మేర విస్తరించే అంశంపై ప్రజాభిప్రాయ సేకరణ సదస్సును ఏర్పాటు చేశారు. ముదిరెడ్డిపల్లి లోని శివ బాలయోగి ఆశ్రమంలో బుధవారం జరిగిన సదస్సుకు మున్సిపల్ చైర్మన్ డి.ఈ.రమేష్ కుమార్, ఎమ్మెల్యే పిఏ వీరయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్థానిక టిడిపి నాయకులు పురిడి మంజునాథ్, మంచాల మారుతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు జయప్ప, భారతి, టిడిపి సీనియర్ నాయకులు పామిశెట్టి శేఖర్, ఓ పి డి ఆర్ శ్రీనివాసులు, శ్రీధర్ బాబు హాజరయ్యారు. చైర్మన్ రమేష్ మాట్లాడుతూ హిందూపురం పట్టణంలో 500 కోట్ల రూపాయలకు పైగా నిధులతో ఎమ్మెల్యే బాలకృష్ణ అభివృద్ధి చేయిస్తున్నారని కొన్ని ఇప్పటికే విడుదల కాగా మరికొన్ని ప్రాసెస్ లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలోనే పేరొందిన ముద్దిరెడ్డిపల్లి పట్టుచీరల తయారీ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే 80 అడుగుల రోడ్డు విస్తరిస్తే సుందరీ కరణ జరుగుతుందని చెప్పారు. విస్తరణలో ఇండ్లు స్థలాలు కోల్పోయే వారికి తగిన పరిహారం వస్తుందని, బాలయ్య దృష్టికి అంశాన్ని తీసుకెళ్లి నిధులు విడుదల చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. మరోవైపు ముదిరెడ్డిపల్లి ప్రాంతంలోని అన్ని వార్డులకు 50లక్షలకు పైగా ఇప్పటికే నిధులు మంజూరయి పనులు జరుగుతున్నాయని రమేష్ కుమార్ వివరించారు. వీరయ్య మాట్లాడుతూ ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామని మీనుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నాక ముందుకు వెళ్తామని చెప్పారు. ఓపిడియా శ్రీనివాసులు మాట్లాడుతూ రైల్వే రోడ్డు విస్తరణ పనులు నాలుగున్నర ఏళ్లుగా జరుగుతున్న ఇప్పటికే పూర్తి కాలేదని అన్నారు. 5 కిలోమీటర్ల మేర పొడవున్న ఈ ప్రాంత విస్తర ణ పై పరీక్షంగా సందేహం వ్యక్తం చేశారు. మేళాపురం, ముదిరెడ్డిపల్లి, సింగిరెడ్డిపల్లి ప్రాంతాలవారీగా స్థానికుల అభిప్రాయాలను ఈ సందర్భంగా నమోదు చేశారు. తగిన పరిహారం ఇస్తే విస్తరణకు అంగీకారమేనని కొందరు చెప్పగా మరికొందరు మాట్లాడుతూ 80 అడుగుల కంటే తక్కువ చేయాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పల్లా లక్ష్మీ కుమార్, ఆర్ సి అశ్వర్థ, మనోహర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు కంపచెట్లు తొలగింపు.. ఎస్.ఐ

డి.హిరెహాళ్ డిసెంబరు 17 ప్రభాతవార్త

కంపచట్లను తొలగిస్తున్న జెసిబి

రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు రోడ్డు కు ఇరువైపుల ఉన్న కంప చెట్లను జెసిబి సహాయంతో తొలగించడం జరిగిందని ఎస్.ఐ.గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం డి.హిరెహాళ్ మండలం హెచ్. సిద్దాపురం రహదారికి ఇరువైపులా పెరిగిన కంపచెట్లు మలుపుల వద్ద రోడ్డును కప్పి వేయడంతో వాటి తొలగించే చర్యలు చేపట్టినట్టు ఎస్సై చెప్పారు. రోడ్డు ఇరువైపులా కంప చెట్లు దట్టంగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనపడకుండా ప్రమాదాలకు కారణమవుతాయని ముందు జాగ్రత్తగా జెసిబి సహాయంతో కంపచెట్లు తొలగించి ప్రమాదాలు జరగకుండా నియంత్రించినట్లు ఆయన తెలిపారు. ఈ రహదారి డి.హిరెహాళ్ మండల కేంద్రం నుండి హెచ్ సిద్దాపురం మీదుగా ప్రసిద్ధి చెందిన గవిసిద్దేశ్వర పుణ్యక్షేత్రం కు, హెచ్.ఎస్.తాండా మీదుగా కర్ణాటక ప్రాంతాలు విఠలాపుర, అంతాపుర, కుడితిని, వసపేట్ తదితర ప్రాంతాలకు వెళుతుంది. ఈ నేపథ్యంలో ఎస్. ఐ. పై అధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని పలు ప్రదేశాల్లో రోడ్డు భద్రత హెచ్చరికల బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ హెల్మెట్ ధరించకుండా ప్రయాణించడం, ఒకే మోటార్ సైకిల్ లో ముగ్గురు ప్రయాణించడం, అతివేగంగా వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణమని, ఇలాంటి తప్పిదాలతో వాహన చోదకులు ప్రాణాలు కోల్పోరాదన్న సదుద్దేశంతో హెచ్చరికల బోర్డును ఏర్పాటు చేసినట్లు ఎస్సై చెప్పారు. ఎస్సై తీసుకున్న ఈ నిర్ణయాలకు ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికులు ఎస్సై కు కృతజ్ఞతలతో పాటు అభినందనలు తెలిపారు.

పుష్పాల పల్లకిలో ఊరేగిన ఆపద్బాంధవుడు

-చిలమత్తూరులో ఘనంగా అయ్యప్పస్వామి మండలపూజ

-మారుమ్రోగిన అయ్యప్పస్వామి శరణుఘోష

కలశాలతో గ్రామోత్సవంలో పాల్గొన్న దృశ్యం

చిలమత్తూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త

చిలమత్తూరు మండల కేంద్రంలోని అయ్యప్పమాలదారులు ఏర్పాటు చేసిన మండలపూజలో బుధవారం శబరి పీఠాధిపతి ఆపద్బాంధవుడు అయ్యప్పస్వామిని పుష్పాలపల్లకిలో ఘనంగా ఊరేగించారు. మండల వ్యాప్తంగా అయ్యప్పమాలదారులు చిలమత్తూరులోని కన్యకాపమేశ్వరి సత్రంలో ఏర్పాటు చేసిన మండల పూజా కార్యక్రమం వైభవంగా జరిగింది. సాయంత్రం కలశాలను నెత్తిమీద పెట్టుకుని పుష్పాలపల్లకిలో అయ్యప్పస్వామి విగ్రహాన్ని వుంచి వాడవాడలా తిప్పుతూ స్వామియే శరణం అయ్యప్పా అంటూ అయ్యప్పమాలదారులు కీర్తనలను ఆలపిస్తున్న తీరుతో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గురుస్వామి మణి, అయ్యప్పమాలదారులు, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

నూతన ఎస్ఐకి సన్మానం

అగళి, డిసెంబర్ 17 ప్రభాతవార్త

సన్మానం చేస్తున్న మార్కెట్‌యార్డు డైరెక్టర్

అగళి నూతన ఎస్ఐగా శోభారాణిని మడకశిర మార్కెట్‌యార్డు డైరెక్టర్ శివరాములు, తెలుగుదేశం నాయకులు రమేష్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. అగళి మండల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అగళి మండలం పూర్తిగా సరిహద్దు మండలం అని ఇక్కడి ప్రజలు ప్రశాంతతను కోరుకుంటారని డైరెక్టర్ శివరాములు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని ఎస్ఐ ఈ సందర్భంగా తెలిపారు.

పెన్షనర్స్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, డిసెంబర్ 17 ప్రభాతవార్త

పట్టణంలోని మండి బజార్ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన పెన్షనర్స్ భవనాన్ని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం బుధవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తన తల్లి కీర్తిశేషులు గుమ్మనూరు శారదమ్మ జ్ఞాపకార్థం పెన్షనర్స్ భవనం నిర్మించడం ఆనందంగా ఉందన్నారు. విశ్రాంత ఉద్యోగులు తమ సమస్యలపై చర్చించి పరిష్కరించుకోవడానికి భవనం ఉపయోగపడుతుందన్నారు. అంతకుముందు విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ అడిగిన వెంటనే ఎమ్మెల్యే తన సొంత నిధులు 11 లక్షలతో భవనాన్ని నిర్మించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యేతో పాటు ఆయన తండ్రి బసప్ప, సోదరులు శ్రీనివాసులు, నారాయణస్వామిలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, తలారి మస్తానప్ప, మండల కన్వీనర్ రామన్నచౌదరి, నాయకులు హనుమంతు, గుజరి మహమ్మద్‌ఖాజ, ఫజులు, ఫ్రూట్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం ఉన్నందునే సమాజంలో గౌరవంగా జీవిస్తున్నాం

ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవం

కళ్యాణదుర్గం, డిసెంబర్17 ప్రభాత వార్త :

జాతీయ పెన్షనర్ల దినోత్సవం సమావేశంలో ప్రసంగిస్తున్న పెన్షనర్ల సంఘం అధ్యక్షులు మల్లికార్జున

విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం ఉన్నందు వల్లనే ఎవరికైనా ఆధారపడకుండా సమాజంలో గౌరవంగా జీవించగలుగుతున్నామని ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యాన్ని సాధించడంలో పెన్షన్ పితామహుడు నకారా పోరాటం చిరస్మరణీయమని పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు మల్లికార్జున పేర్కొన్నారు. జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక పెన్షన్ భవన్లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి మాట్లాడుతూ పెన్షనర్లకు ప్రభుత్వం కల్పించాల్సిన సౌకర్యాలను సాధించుకోవడానికి ఇంకా పోరాటం చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉప ఖజానా శాఖ అధికారిని సరస్వతి, శ్రీనివాసులు, వేణుగోపాల్ తదితరులు మాట్లాడుతూ పెన్షనర్లు లైవ్ సర్టిఫికెట్లు ఫిబ్రవరి మాసంలోగా అందజేయాలన్నారు. ఎవరైనా రాలేని పరిస్థితుల్లో ఉంటే సమాచారం అందుకోవాలని స్వయంగా వారి ఇంటికి వెళ్లి లైఫ్ సర్టిఫికెట్ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా 75 సంవత్సరాలు నిండిన సీనియర్ పెన్షనర్లకు శాలువులు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెన్షనర్ల సంక్షేమ సంఘానికి విశ్రాంత ఉపాధ్యాయిని పద్మావతి పదివేల రూపాయలను వితరణగా అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలువురు పెన్షనర్లు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యం కోసం పౌష్టికాహారం వాడదాం

అంగన్వాడీ కేంద్రాల్లో సామాజిక వేడుకలు

ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు

గోరంట్ల డిసెంబర్ 17 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న సూపర్వైజర్.

సీడీపీఓ డాక్టర్ శాంతలక్ష్మి ఆదేశాల మేరకు గోరంట్ల మండలంలోని అన్ని అంగన్వాడీ సెంటర్లలో మూడవ బుధవారం నిర్వహించే సామాజిక వేడుక అన్ని అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా గోరంట్ల పట్టణంలోని గోరంట్ల 3 మరియు రాజీవ్ కాలనీ 2 అంగన్వాడీ సెంటర్లలో సూపర్వైజర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా ఆ సెంటర్లలో గర్భవతి ఆహ్వానం మరియు అన్నప్రాసన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గర్భవతులు,బాలింతలు, తల్లులుఅందరినీపిలిపించి ఐసిడిఎస్ లో అంగన్వాడీసెంటర్లలో అందించే సరుకులు వాటిలోఉండే పోషక విలువలపై అవగాహన కల్పించారు.. గర్భవతులు బాలింతలు పిల్లలు అనీమియా బారిన పడకుండా ప్రభుత్వం చాలా ఖర్చు చేసి అంగన్వాడి సెంటర్ల ద్వారా బియ్యం పప్పు నూనె బాల సంజీవిని కిట్టు అనగా రాగిపిండి ,అటుకులు ,చిక్కి ,ఖర్జూరం బెల్లం ,గుడ్లు, పాలు బాలామృతం అందజేస్తుంది ఇవి లబ్ధిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . అలాగే ఈ పౌష్టికాహారం వృధా చేయకుండా లబ్ధిదారులందరూ తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వ

03ATP17_03ATP17.qxd 17-12-2025 PM 11:03 Page 1

ప్రభుత్వ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి - ఎపి వైయస్ఆర్‌టిఎఫ్ విజ్ఞప్తి.

వినతిపత్రం అంద జేస్తున్న ఎపి వైఎస్ఆర్‌సిపి నేతలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త

ప్రభుత్వ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎపి వైఎస్ఆర్‌టిఎఫ్ నేతలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. విజయవాడ విద్యా భవన్‌లో ఆంధ్రప్రదేశ్ యస్‌సిఆర్‌టి డైరెక్టర్ యం.వెంకట కృష్ణారెడ్డిని వారి ఛాంబర్‌లో ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఓబుళపతి కలిసి ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధి మరియు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి అని వినతి పత్రం సమర్పించారు. ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్ ద్వారా స్కూల్ అసిస్టెంట్స్ కి జూనియర్ లెక్చరర్స్ గా పదోన్నతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉన్న పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఉన్న మోడల్ ప్రైమరీ స్కూల్ కి నూతన డైస్ కోడ్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఉన్నత పాఠశాల లో 10 వ తరగతి కి 100 రోజులు యాక్షన్ ప్లాన్‌లో సెకండ్ సాటర్ డే, సండే సెలవు దినాలు మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులకు యాప్ నుంచి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 12 వ వేతన సవరణ కమిటీ నియమించాలి అని విజ్ఞప్తి చేశారు. మధ్యంతర భృతి 35 ఇవ్వాలని తదితర సమస్యలు నువెంటనే పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు.

కత్తిసాము పోటీల్లో రాణించిన నవనీత్

నవనీత్ ను అభినంది స్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త

గుంటూరులో డిసెంబర్ 13, 14 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి విద్యార్థుల కత్తిసాము పోటీలలో అనంతపురం సీనియర్ జర్నలిస్టు పి.నాగరాజు కుమారుడు పతక మూరు నవనీత్‌కు బంగారు పత కం లభించింది. గుంటూరు డి.ఏస్.పి.చేతుల మీదుగా నవనీత్ స్వర్ణపతకం అందుకున్నారు. నవనీత్ ప్రతిభను పలువురు అభిందిస్తున్నారు.

సమిష్టిగా ఆలయ అభివృద్ధికి సహకరించుకుందాం

మాట్లాడుతున్న బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్

శింగనమల, డిసెంబర్ 17 ప్రభాతవార్త

గత కొంత కాలంగా శింగనమల దుర్గాంజినేయ స్వామి ఆలయానికి సంబంధించి జరుగుతున్న పరిణా మాలపై బుధవారం ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్, పూజారి శ్రీరమణచారిని పరామర్శించారు. ఈ సం దర్భంగా ఆయన పత్రికా సమావేశం లో మాట్లాడుతూ.. గ్రామస్తులం తా కలిసి అత్యంత పవిత్రమైన పురాతన శ్రీదుర్గాంజినేయస్వామి ఆల యాన్ని అందరూ కలిసి అభివృద్ధి చేసుకుందామని దేవాలయ పరిరక్షణ అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆలయ అభివృద్ధికి సహకరించాలని గ్రామస్తులకు, పూజారికి ఆయన విజ్ఞప్తి చేశారు. దేవాలయానికి వస్తున్న భక్తులతో మరింత సన్నిహితంగా ఉంటూ వారికి నచ్చిన విధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించాలని భక్తుల ఐక్యతతోనే దేవాలయానికి మరింత వైభవం చేకూరుతుందని ఆయన అన్నారు.

రక్తదాన చేయండి ప్రాణదాతలు కండి

మాట్లాడుతున్న సాకే శైలజనాథ్

నార్పల డిసెంబర్ 17, ప్రభాతవార్త వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మనందరి ప్రియతమ నాయకుడు శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త మాజీ మంత్రివర్యులు డాక్టర్ సాకే శైలజనాథ్ గారు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తామని బుధవారం పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ... రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని పిలుపునిచ్చారు. జగనన్న సైనికులందరూ ఈ మెగా రక్తదాన కార్యక్రమం లో రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలన్నారు. రక్తదానము చేయాలనుకున్న జగనన్న సైనికులందరూ ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాల న్నారు. దిగుమర్రి రోడ్డు గంగమ్మ గుడి పక్కన ఎస్వీ కన్వెన్షన్ హాల్ నందు డిసెంబర్ 21వ తేదీన ఉదయం 9:30 నిమిషాలకు రక్తదాతలందరూ రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్నాము.

కల్లూరు 8వ వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులపై ఎంపిడిఓ తనిఖీ

సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఓ గోపాల్...

గార్లదిన్నె, డిసెంబర్ 17, ప్రభాతవార్త: గార్లదిన్నె మండలంలోని కల్లూరు గ్రామం 8వ వార్డులో ఇటీవల చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను బుధవారం ఎంపిడిఓ గోపాల్ పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతి తీరును పరిశీలించిన ఆయన, డ్రైనేజీ కాలువలు సక్రమంగా నిర్మించాలనీ, రోడ్ల పనులు ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలు తలెత్తకుండా పర్యవేక్షణ తప్పని సరి గా ఉండాలని ఎంపిడిఓ ఆదేశించారు. స్థానికులు ఎదుర్కొంటున్న సమస్య లను కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్ రెడ్డి, సచివాల యసిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖోకు ఎర్రగుంట్ల విద్యార్థిని ఎంపిక

సి. స్వేత

గార్లదిన్నె, డిసెంబర్ 17, ప్రభాతవార్త: ఎర్రగుంట్ల పాఠశాలకు చెందిన విద్యార్థిని సి. స్వేత రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. మంగళవా రం ఉరవకొండలో నిర్వహించిన ఖోఖో మహిళా విభాగం పోటీలలో స్వేత అద్భుత ప్రతిభను ప్రదర్శించి, రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ నెల 24వ తేదీన గుడివాడలో జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలలో ఆమె పాల్గొననుంది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం గురుకుళం, పీడీ ఏ. రమేష్ తో పాటు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు స్వేతను అభినందించి, మరింత ఉన్నత స్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

.కల్లూరు ఆగ్రహారంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్..

గార్లదిన్నె, డిసెంబర్ 17, ప్రభాతవార్త: గార్లదిన్నె మండలం కల్లూరు ఆగ్రహారం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సోమ శేఖర్ మాట్లాడుతూ రబీ 2025-26 పంటల బీమా (ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన)పై రైతులకు అవగాహన కల్పించారు. నాన్ లోన్ రైతులు పంటల వారీగా ప్రీమియం చెల్లించి మీసేవ/సీఎస్‌సీ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే కంది, వరి ప్రభుత్వ కొనుగోళ్లకు రైతు సేవా కేంద్రాల్లో నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. కందికి క్వింటాల్‌కు రూ.8000, వరికి రూ. 2369 మద్దతు ధర ఉందని, వరి తేమ శాతం 17 శాతం లోపే ఉండే లా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ హరి, విఏఏ శ్రీజ, రైతులు పాల్గొన్నారు.

అక్రమ లేఔట్లకు నోటీసులు అందించండి

పంచాయతీ కార్యదర్శులకు తెలిపిన అహుడా అధికారులు

సమావేశానికి హాజరైన డిప్యూటీ ఎంపీడీవోలు,పంచాయతీ కార్యదర్శులు

అనంతపురం రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త: అనంతపురం రూరల్, బుక్కరాయసముద్రం, రాప్తాడు మండల పరిధిలలో ఏర్పాటైన అక్రమ లేఔట్లకు నోటీసులు జారీ చేయా లని అహుడా అధికారి రామకృష్ణారెడ్డి మూడు మండలాల డి ప్యూటీ ఎంపీడీవోలకు, మేజర్ పంచా యతీ కార్యదర్శులకు తెలియజేశారు. బుధవారం కార్యాలయంలో మూడు మండలాల డిప్యూటీ ఎంపీడీవోలతో, మేజర్ పంచాయతీ కార్యదర్శిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా లేవట్లే వేసిన వారికి ఎల్ఆర్ఎస్ అనుమతి కోసం జనవరి 23 వరకు ఉందని అనుమతి తీసు కుని లేఅవుట్ దారులకు తెలి యజేసి ఎల్ఆర్ఎస్ అనుమతికి మంజూరు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఎల్ఆర్ఎస్ అనుమతి తీసు కుని అక్రమ లేఔట్లు దారులకు నోటీసులు అందించి తగిన చర్యలకు సిఫార సు చేయాలని మా ఆయన తెలియజేశారు. అదేవిధంగా పరమేశం లేకుండా ఎక్కడైనా బిల్డింగులు నిర్మాణం చేపడుతుండం జరుగుతుండడంతో వాటిని గుర్తించి వాటికి కూడా నోటీసులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, కార్యదర్శులు హిదతుల్లా, సర్దార్ వలి, నరేంద్ర, మల్లికార్జున, బుక్కరాయసముద్రం, రాప్తాడు డిప్యూటీ ఎంపీడీవోలు, మేజర్ పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

అక్కంపల్లిలో హెల్త్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ

మండల కన్వీనర్ జింక సూర్యనారాయణ.

హెల్త్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త : రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాలు మేరకు, అనంతపురం రూరల్ మండలం లోఅక్కంపల్లి గ్రామపంచాయతీ లో హెల్త్ సెంటర్ నిర్మాణానికి బుధవారం స్థానిక నాయకులతో కలసి భూమి పూజ చేయడం జరిగిందని మండలం కన్వీనర్ జింక సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ లోని గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం గ్రామ పరిధిలో హెల్త్ సెంటర్‌ను ఎమ్మెల్యే పరిటాల సునీత మంజూరు చేయడంతో వాటి నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్, కీర్తి, అక్కం పల్లి గ్రామ పెద్దలు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నరేంద్ర రెడ్డి

జగన్మోహన్ రెడ్డికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

అనంతపురం రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త: వైఎస్ఆర్సిపిఅధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డిని బుధవారం తాడేపల్లి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చం అం దజేసి ముందస్తు జన్మదిన శుభా కాంక్షలు తెలిపిన వైయస్ఆర్ విద్యార్థి విభా గము రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దిరెడ్డి నరేంద్ర రెడ్డి

ఘనంగా జరుపుకున్న బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ దినోత్సవం

పెన్షనర్స్ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యాలు

అనంతపురం, డిసెంబర్ 17 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక సోమనాథ్ నగర్‌లోని బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ పెన్షనర్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ప్రసంగిస్తూ.. డి.స్.నాకరా సుప్రీంకోర్టు 1982లో పెన్షనర్స్ తరఫున గెలిచిన చారిత్రాత్మక తీర్పు గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరము డిసెంబర్ 17వ తేదీ పెన్షనర్స్ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా జరుగుతోందన్నారు. అందులో భాగంగా సమావేశం నిర్వహించి, ఇటీవల మార్చి మాసంలో కేంద్ర ప్రభుత్వం పెన్షన్ రి వలిడేషన్ చట్టం ద్వారా 1982 సుప్రీమ్ కోర్ట్‌లో జస్టిస్ వై.వి.చంద్రచుడ్ తీర్పు స్ఫూర్తికి వ్యతిరేకంగా చేసిన చట్టాన్ని వ్యతిరేకించడం జరిగిందన్నారు. 8వ వేతన సంఘమ్‌లో పెన్షనర్ల సమస్యను చేర్చడం. 8వ వేతన సిఫార్సులు 1-1-2026 నుండి అమలు పరచాలని కోరారు. డాట్ లేదా బీసనల్ పెన్షనర్లకు సంబందించిన పెన్షన్ రెవిషన్ వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేయడం జరిగింది. అంతే కాకుండా 75 సంవత్సరాలుపై బడిన 14 మంది పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. ఇటీవల కొచ్చిన్‌లో జరిగిన అఖిలభారత సదస్సులు అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన ఎం రాజశేఖర్ రెడ్డిని ఘనంగా అభినందిస్తూ సన్మానించడం జరిగింది. పెన్షనర్లు ఐక్యమత్యంతో పెన్షనర్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి బాల రంగయ్య, అధ్యక్షులు ఓ.బాబయ్య, జిల్లా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు విశ్వనాథ్, పద్మనాభచారి, సుభాన్, పి.వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌విఐటిలో ప్లేస్‌మెంట్ డ్రైవ్

ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ఎంపికైన విద్యార్థులు

రాప్తాడు, డిసెంబర్ 17 ప్రభాతవార్త శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో టాప్ అకాడమీ సంస్థ నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్ బుధవారం ఉత్సాహభరితంగా ముగిసింది. ఈ డ్రైవ్‌లో 15 మంది విద్యార్థులు ఎంపికై, కళాశాల ప్రతిష్ఠను మరింతగా పెంచారు. కార్యక్రమానికి కరస్పాండెంట్ వి.బీ.ఆర్.శర్మ, చైర్మన్ బీ.వి.కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నెపూస రవీంద్ర రెడ్డి హాజరయ్యారు. అలాగే ఎం.డి.వెన్నెపూస రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.టి.విష్ణు వర్ధన్ పాల్గొన్నారు. ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కే. సత్యవర్ధన్ రెడ్డి గారు, శశాంక్ కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. హాజరైన అతిథులు మాట్లాడుతూ..పరిశ్రమ అవసరాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి ప్లేస్‌మెంట్ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.టి.విష్ణు వర్ధన్ మాట్లాడుతూ..ఇది విద్యార్థుల కెరీర్‌లో చిరస్థాయిగా నిలిచే మైలురాయి" అని పేర్కొన్నారు.

సూపరిండెంట్‌ను కలసిన మనేరి కొండమ్మపరమేష్

డాక్టర్ మల్లేశ్వరిని శాలవాతో సత్కరిస్తున్న మనేరి కొండమ్మ పరమేష్

బుక్కరాయసముద్రం డిసెంబర్ 17 ప్రభాతవార్త

అనంతపురం సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ మల్లేశ్వరిని మర్యాదపూర్వ కంగా కలసిన మాజీ ఆసుపత్రి కమిటీ సభ్యరాలు ప్రస్తుత బుక్కరాయ సముద్రం ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం డవలప్‌మెంట్ కమిటీ సభ్యరాలు బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని సుందర్‌నగర్‌కు చెందిన మనేరి కొండమ్మపరమేష్ బుదవారం వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం డాక్టర్ మల్లేశ్వ రిని శాలవాతో బోకేలతో సత్కరించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆసుపత్రి డవలప్‌మెంట్ గురించి, ఆసుపత్రికి వచ్చేరోగులకు వైద్యసదు పాయాలు అందుపబాటులో ఉండాలి వాటితోపాటు ఇతర సమస్యలపై చర్చించారు.

భారతదేశానికి హిందూ ధర్మం ఆత్మ వంటిది

- హిందూ సమ్మేళన కమిటీ నిర్వాహకులు

పామిడి, డిసెంబర్ 17 ప్రభాతవార్త

భారతదేశానికి హిందూ ధర్మం, సంస్కృతి, సమాజం ఆత్మ వంటిదని హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి దేశాన్ని విశ్వగురువుగా నిర్మాణం చేయాలన్న లక్ష్యంతో 1925లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ప్రారంభం జరిగిందని హిందూ సమ్మేళనం కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. శ్రీ సరస్వతీ విద్యామందిరం నందు ఈనెల 21న ఆదివారం హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు హిందూ సమ్మేళనం కమిటీ నిర్వాహకులు 'బుధ వారం' ప్రభాతవార్త' ద్వార తెలియజేశారు. శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాయం నుండి శ్రీ సరస్వతీ విద్యామందిరం వరకూ సాగనున్న శోభాయాత్ర అనంతరం జరిగే హిందూ సమ్మేళనంలో బిజ్వారా అంబాత్రయ క్షేత్రం డాక్టర్ ఆదిత్య పరాశ్రీ స్వాములు, అనంతపురం అడ్వకేట్ లలితా ప్రభాకర్, తాడిపత్రి విభాగ్ కార్యకారిణి కత్తి రామచంద్రారెడ్డి హాజరు అవుతా రన్నారు. వందేళ్ళ ప్రయాణంలో ఘన విజయ గాథలను స్మరించుకుంటూ హిందూ సమాజం పట్ల గౌరవభావం, ఏకాత్మతా భావన, స్వధర్మానికి అంకితభావం వంటి వాటిని వికసింపజేసేందుకు అందరి బాగస్వామ్యానికి కోరుతూ ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనంలో ప్రతిఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

21న లయన్స్‌క్లబ్ ఉచిత కంటి మెగా వైద్యశిభిరం

- డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, రఘువీర్‌రావ్

డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, రఘువీర్‌రావ్

పామిడి, డిసెంబర్ 17 ప్రభాతవార్త శ్రీ భావసార క్షత్రియ కళ్యాణ మండపం నందు ఈనెల 21న ఆదివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివా రణ సంస్థ వారు ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆసంస్థ వ్యవస్థాక అధ్యక్షులు, ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, అధ్యక్షులు రఘువీర్‌రావు బుధవారం 'ప్రభాతవార్త' ద్వార తెలిపారు. ఉచిత కంటి మెగా వైద్యశిభిరంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్యని ఫుణులు కంటిచూపు మందగించిన వారిని పరీక్షించి అవసరమైన మందులను అందజేస్తూ అవసరమైతే ఆపరేషన్లకు రెఫర్ చేస్తారన్నారు. ఆపరేషన్లకు రెఫర్ అయిన వారిని బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి ఆర్గనైజర్లు ప్రత్యేక బస్సుల్లో తీసుకెళ్ళి ఆపరేషన్లు చేసిన తరువాత తిరిగి వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తారని తెలియజేశారు. కంటి వైద్యశిభిరానికి హాజరయ్యే వారంతా ఆధార్‌కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్టుసైజు ఫోటోలు తీసుకుని రావాలన్నారు. మండల ప్రజలు ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, రఘువీర్‌రావు కోరారు.

రైతుల సమస్యలపై ఎమ్మార్వోను కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షులు

కూడేరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ గ్రామాల రైతులు తమ సమస్యలపై తహసీల్దార్ కార్యాలయానికి వస్తే ఇక్కడ ఏ పనులు కాక రైతులు అనేక అవస్థలు పడుతున్నారని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ స్థానిక ఇంచార్జి తహసీల్దార్ మహబూబ్ బాషాని కలసి వారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. పలు గ్రామాల్లో రైతులు రెవిన్యూ అధికారుల నుండి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ముఖ్యంగా ఎమ్మార్వో లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనే విషయాన్ని మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. అలాగే సాధ్యమైనంత వరకు రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా మండల ఇన్చార్జి తహసీల్దార్ మహబూబ్ బాషాకు విన్నవించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కిషన్ మోర్చా మండల అధ్యక్షులు కే.మలోబులు, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు వెంకటేష్ నాయక్, మోటార్ మెకానిక్ రాము, బొంబాయి ఓబులేసు రైతులు అంతరంగంగ రామాంజనేయులు పాల్గొన్నారు.

పశువుల షెడ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

మాట్లాడుతున్న ఏపిడి చెన్నకేశవులు. ఏపిఒ తులసిప్రసాద్

పుట్లూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త ఉపాధిహామీ పథకం కింద పాడి రైతులకు మంజూరైన పశువుల షెడ్ల నిర్మాణం ఈ నెలాఖరులోపు పూర్తి చేసేలా ఉపాధి హామీ సిబ్బంది భాద్యత తీసుకోవాలని ఏపిడి చెన్నకేశవులు, ఏపిఒ తులసిప్రసా ద్ ఉపాధి సిబ్బందికి సూచిం చారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఎరువుల తొట్లు, షోక్ పిట్లు నిర్మాణాలు జరిగేలా చూడాలని, కూలీల శాతం పెంచాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రాయలచెరువులో రెండు కొండచిలువలు పట్టివేత

మాట్లాడుతున్న ఏపిడి చెన్నకేశవులు. ఏపిఒ తులసిప్రసాద్

యాడికి, డిసెంబర్ 17 ప్రభాతవార్త మండల పరిధిలోని రాయలచెరువు గ్రామంలో గుత్తి - తాడిపత్రి జాతీయ రహదారి సమీపంలోని పైపుల దుకాణం భాస్కర్‌నాయుడు గోడౌన్ వద్ద బుధవారం రెండు కొండచిలువలు ఉన్నాయని సమాచారం అందడంతో అటవీశాఖ అధికారులు హుటాహుటిన తరలివచ్చారు. గోడౌన్ సమీపంలోని ముళ్లపొదలు తొలగిస్తుండగా గమనించిన కూలీలు యజమానికి సమాచారం చేరవేశారు. దీంతో ఆయన అటవీశాఖ అధికారులకు తెలియచేశారు. వెంటనే అటవీశాఖ అధికారి నారపరెడ్డి సిబ్బంది చంద్రశేఖర్, ప్రవీణ్‌కుమార్ అక్కడి చేరుకున్నారు. రెస్క్యూ టీం లీడర్ నాగసురేష్‌కుమార్ సహాయకులు ఓబులరాజు, సుబ్బరాయుడు ఆధ్వర్యంలో వాటిని పట్టుకున్నారు. అనంతరం వాటిని అడవిలో వదలనున్నట్లు వారు తెలిపారు. ఈ పాములను చూచేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలిరావడం విశేషం.

22న జె.సి ఫ్యామిలీ ఆధ్వర్యంలో ప్రేమవిందు

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 22వతేదీ సోమవారం సాయంత్రం 6 గంటలకు జె.సి ఫ్యామిలీ ఆధ్వర్యంలో క్రైస్తవులకు ప్రేమవిందును ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని దాదాపు 50 మంది పాస్టర్స్‌కు క్రిస్మస్ గిఫ్టుగా జె.సి ఫ్యామిలీ తరుపున ఒక డ్రెస్సు అందచేశారు. అలాగే ప్రేమవిందుకు హాజరు కావాలని ఆహ్వానపత్రికలు అందచేశారు. ఈ ప్రేమవిందుకు వేలాది మంది హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విజయ్‌కుమార్, బింగి ప్రభాకర్, సురేష్, పాస్టర్స్ రఘునాథ్‌శెట్టి, యోషేబ్, సామియేల్, ప్రకాష్, రఘు, క్రైస్తవ సంఘం నాయకులు పావురాల శీనా, జాన్సన్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

పూజారి రమణచారికి న్యాయం జరిగేంత వరకు వైఎస్ఆర్‌సిపి అండగా ఉంటుంది

- వైఎస్ఆర్‌సిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్

మాట్లాడుతు ఎన్న వైఎస్ఆర్‌సిపి నేతలు

శింగనమల, డిసెంబర్ 17 ప్రభాతవార్త మండల కేంద్రంలోని దుర్గాంజినేయస్వామి పూజారి శ్రీరమణచారికి న్యాయం జరిగే వరకు వైఎస్ఆర్‌సిపి అండగా ఉంటుందని వైఎస్ఆర్‌సిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసు లు నాయక్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఆత్మారామ దేవాలయంలో వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ పూల ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో వైఎస్ఆర్‌సిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్ వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర నాయకులు ఎన్‌వి.నారాయణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుడిలో

నగర ప్రజలకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించండి

- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి

- అంగరంగ వైభవంగా కోనపల్లి కిచెన్ రెస్టారెంట్ ప్రారంభం

అనంతపురం, డిసెంబర్ 17 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగర ప్రజలకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని రామ్ నగర్ 80 అడుగుల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కోనపల్లి కిచెన్ గ్రాండ్ రెస్టారెంట్‌ను బుధవారం పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. వారికి కొనపల్లి కిచెన్ రెస్టారెంట్ నిర్వాహకులు రుచిత, విద్యా, జనార్దనరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, కేరళ మాజీ డీజీపీ శంకర్‌రెడ్డి కుటుంబ సభ్యు లకు పుష్ప గుచ్చం అందించి టపాసులు కాల్చి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ నగరంలో ఎంతో సంతోషంగా ఆహ్లాదకరంగా కుటుంబ సభ్యులతో కలిసి మంచి వాతా వరణంలో నాణ్యమైన ఆహారాన్ని అందించడానికి కోనపల్లి కిచెన్ రెస్టారెంట్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం అన్నారు. ప్రజలకు సరసమైన ధరలతో మంచి పోషక విలువలతో కూడిన రుచికరమైన ఆహారాన్ని అందించి ప్రజల మన్నలు పొందాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. అనంతపురంలో ప్రజలకు ఎంతో మంచి రుచికరమైన ఆహారాన్ని అందించడానికి కోనపల్లి కిచెన్ రెస్టారెంట్‌ను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కొనపల్లి లక్ష్మిదేవి, రఘునాథ్‌రెడ్డి, సుబ్బారావు, చంద్రశేఖర్‌రెడ్డి, శేఖర్, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఇతర ప్రముఖులు

కానిస్టేబుళ్ల నియమకాలే కాదు.. స్టైఫండ్ కూడా పెంచారు

కానిస్టేబుళ్లకు స్టైఫండ్ పెంపుపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం

అనంతపురం డిసెంబర్ 17 ప్రభాతవార్త

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పోలీసులను తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకోవడం తప్ప ఏం చేసిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నిలదీశారు. తాజాగా కూటమి ప్రభుత్వం కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ పూర్తి చేయడం అలాగే స్టైఫండ్ మూడింతలు పెంచడం ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన బుధవారం ఒక ప్రకటన ద్వారా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

గత వైసీపీ హయాంలో అన్ని పెండింగ్ పెట్టడం, ఉన్నవి కూల్చడం తప్ప ఏమీ చేయలేదన్నారు. ఇందులో భాగంగానే గతంలో కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియను పెండింగ్ లో పెట్టిపోయారన్నారు. ఇప్పటికే లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియను కూడా వేగవంతంగా పూర్తి చేశారన్నారు. తాజాగా 5,757 మందికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హోం మంత్రి అనితలు నియా మక పత్రాలు అందించారన్నారు. అంతే కాకుండా కానిస్టేబుళ్లకు ప్రస్తుతం ఉన్న రూ.4,500 స్టైఫండ్‌ను రూ.12,500కు పెంచడం హర్షించదగ్గ విషయమన్నారు. దీనిపై పోలీస్ శాఖ మొత్తం సంతోషం వ్యక్తం చేస్తోందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకే తమ కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని, ఈ విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. పోలీసుల గౌరవాన్ని పెంచే తమ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ పేర్కొన్నా డు.

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ఏసుప్రభు బోధనలను నిత్యజీవితంలో అలవర్చుకోవాలి

జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్

పుట్టపర్తి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

అలాగే యేసు ప్రభువు బోధించిన ప్రేమ, కరుణ, క్షమ దయాగుణం లాంటి మంచి విషయాలను అందరూ నిత్యజీవితంలో అలవరుచుకోవాలనీ శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం మోర్య భరద్వాజ్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి, క్రిస్మస్ కేక్ ను కట్ చేసి సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడు తూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ సెమీ క్రిస్మస్ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం జరుగుతోందన్నారు. యేసు ప్రభు జీవిత చరిత్ర, ప్రబోధనలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. ఈ క్రిస్మస్ పండుగ మీ అందరి జీవితాలలో సుఖ సంతోషాలు నింపాలన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా యంత్రాంగం తరుపున మీ అందరికీ క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ కుటుంబ సభ్యులందరూ సంతోషంగా ఆనందంగా పండుగ వేడుకలు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం ఎంతో సంతోషించదగిన విషయం. అన్ని మతాలు అన్ని వర్గాలను ప్రభుత్వం సమదృష్టితో అందరి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ప్రపంచానికి శాంతి ప్రేమ కరుణా, దయా, క్షమాగుణం, బోధించిన మహనీయుడు యేసుక్రీస్తు అన్నారు. తన చిన్నప్పుడు క్రిస్మస్ వేడుకలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొనే దానినని, తనకు జేరుసెలం వెళ్లే అదృష్టం వచ్చిందని ప్రభువు యేసుక్రీస్తు పుట్టిన స్థలాన్ని తాకిరావడం నిజంగా తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. యేసు ప్రభువు చెప్పిన సూత్రాలు, మార్గం, కుటుంబ విలువలు, సమాజ విలువలు ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాల న్నారు. ఆ మహనీయుడు చూపిన మార్గాన్ని, విలువలను పాటిస్తూ సాటి మానవులకు చేతనైన సహాయం చేయడం ఆ యేసు ప్రభువుకు మనం అర్పించే నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ, 2వేల సంత్సరాల క్రితం పీడిత, బాధిత ప్రజానీకంను పునీతులను చేయడానికి జన్మించిన కారణజన్ముడు యే సుప్రభువు అని, ఇతరుల పట్ల, ప్రేమ, దయ కరుణ, అభిమానం, చూపాలని బోధించిన మహనీయుడన్నారు. క్రిస్టియ న్ల సక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతా పరంగా కృషి చేస్తోం దన్నారు. చర్చిల నిర్మా ణం, కాంపౌండ్ వాల్స్, త్రాగు నీరు, టాయిలెట్లు నిర్మాణానికి తమ కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ క్రిస్మస్ పండుగ అందరి జీవితాలలో ఆనందాలను నింపాలని, యేసు ప్రబోధనలను, మార్గాన్ని అందరూ అనుసరించాలని ఆయన ఆకాంక్షించారు. వివిధ కార్పొరేషన్ చైర్మన్లు శ్రీదేవి, శ్రీనివాస్, మణిప్రియ, వెంకట రమణలు యేసు ప్రభువు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా వివిధ పాస్టర్లు ఏసుప్రభువు బోధనలను వివరించారు. అనంతరం అందరూ కొవ్వొత్తులు వెలిగించి యేసు ప్రభువు గీతాలను ఆలపించారు. ఈ వేడు కలలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రామ సుబ్బారెడ్డి, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, పాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరీమణులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న జెసి, ఎమ్మెల్యే, మాజీ మంత్రి తదితరులు

అత్యంత వైభవంగా ముక్కోటి ఏకాదశి నిర్వహిద్దాం

- శ్రీవారి క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే కందికుంట

కదిరి, డిసెంబర్ 17 ప్రభాతవార్త

అత్యంత వైభవంగా ఈ నెల 30న ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని నిర్వహిద్దామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 2026 సంవత్సరానికి సంబంధించి శ్రీవారి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ..ముక్కోటి ఏకాదశికి తెలుగు రాష్ట్రాల నుంచే కాక కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున విచ్చేస్తారని అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆలయ సిబ్బంది సమన్వయంతో దర్శనానికి వచ్చే భక్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించి ముక్కోటి ఏకాదశిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ముక్కోటి ఏకాదశికి వచ్చే భక్తులకు అన్నదాన ప్రసాదాలతోపాటు సౌకర్యాలు కల్పిస్తామని, నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, ప్రధాన అర్చకులు పార్థసారథిచార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి వెండిదండు శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు.

శ్రీవారి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

హెల్మెట్ ధారణపై తాడిపత్రిలో బైకులపై అవగాహన ర్యాలీ

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త

జిల్లా ఎస్‌పి పి.జగదీష్ ఆదేశాల మేరకు బుధవారం తాడిపత్రి పట్టణంతో పాటు సబ్ డివిజన్ పరిధిలోని మండల కేంద్రాల్లో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్న ఉద్దేశ్యంతో హెల్మెట్ ధారణపై బైకులపై అవగా హన ర్యాలీని ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణిం చాలంటూ అవగాహన కల్పించడంతో పాటు, రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఏఎస్‌పి మాట్లా డుతూ ద్విచక్రవాహన ప్రమాదాల్లో తలకు తగిలిన గాయాల వల్ల ప్రాణనష్టం అధికంగా జరుగుతోందన్నారు. తాడిపత్రి సబ్ డివిజన్‌లో ఇటీవల జరిగిన ఫ్యాటల్ రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు తలకు హెల్మెట్ ధరించక పోవడం వల్లనే చనిపోయారన్నారు. అందుకే హెల్మెట్ ధరించడం ద్వారా అనేక విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. రోడ్డు నిబంధనలను ఖచ్చితంగా పాటించడం ప్రతి పౌరుని బాధ్యతన్నారు. భద్రతే ప్రధాన లక్ష్యంగా వాహనాలు నడపాలని సూచించారు. తాడిపత్రి పట్టణంలో నిర్వహించిన బైకు ర్యాలీ తాడిపత్రి రూరల్ యూపీఎస్ నుంచి ప్రారంభమై అశోకపిల్లర్ వరకు కొనసాగి, తిరిగి తాడిపత్రి రూరల్ యూపీఎస్ వద్ద ముగిసింది. ఈ అవగాహన ర్యాలీలో ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి, సిఐలు శివగంగా ధర్‌రెడ్డి, ఆరోహన్‌రావు, ఎస్ఐలు ధరణి బాబు, ఎంవిఐ రాజగోపాల్, రాయల్ ఎన్‌ఫీల్డ్, టీవీఎస్, హోండా, హీరో, సుజుకి షోరూముల మేనేజర్లు, సిబ్బంది, అర్జాస్ స్టీల్ ఫ్యాక్టరీ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి

బైకు ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- వైసిపిజిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 17 ప్రభాతవార్త

.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా సమస్యలపై పోరాడాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన గువ్వల రాజేష్‌రెడ్డి బుధవారం వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు పదవి రావడానికి కృషి చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు తె లియజేసి, పుష్పగుచ్చాలు అందిం,ఇ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతంలో యువజన విభాగందికీలక పాత్ర అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి యువతకు అనేక హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదన్నారు. యువతను సమీకరించి ప్రభుత్వ హామీల అమలు కోసం పోరాటాలు చేయాలని సూచించారు. గువ్వల రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా నియమించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయనని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ ట్రకార్యదర్శి గౌస్‌బేగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి మారుతి నాయుడు, ఎస్సీ విభాగం రాష్ట్ర ఉపాధ్య క్షులు పెన్నోబులేసు, జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్లెల వేణుగోపాల్, నాయ కులు శేఖర్‌బాబు, వలిపిరెడ్డి శివారెడ్డి, సతీష్, రషీద్‌ఖాన్, అయూబ్, జైప్రుల్లాఖాన్, శ్రీని వాసులు, పుల్లారెడ్డి, జావెద్, వీరారెడ్డి, మహ్మద్, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి జిల్లా అధ్యక్షులు అనంతను సన్మానిస్తున్న గువ్వల రాజేష్‌రెడ్డి

దేవాలయ పవిత్రతను కాపాడాల్సింది పూజారే

- రాజకీయ కుట్రల పేరుతో తప్పులను కప్పి పుచ్చుకోవడం సరికాదు

- శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు

శింగనమల, డిసెంబర్ 17 ప్రభాతవార్త

గత కొంత కాలంగా దుర్గాంజినేయస్వామి పూజారి రమణచారి వ్యవహారం భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తోందని, గుప్త నిధుల పేరుతో అనవసర ప్రచారాలు, భక్తులకు దర్శనాలలో వివక్ష, ఆలయ వ్యవహారాల్లో తలదూర్చడం, ప్రజా ప్రతినిధులపై ఆరోపణలు చేస్తూ ఆలయాన్ని రాజకీయ రంగ స్థలంగా మార్చడం సరికాదని దేవాలయ పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత నీ(పూజారి)పైనే ఉంటుందని శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం శింగనమల గ్రామస్తులు దుర్గాంజినేయస్వామి కొండపై ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో టీడీపీ మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూజారి తప్పిదాలను పక్కదారి పట్టించి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఆమె తల్లి బండారు శ్రావణిశ్రీపై రాజకీయ ఆరోపణలు చేయడం పూర్తిగా వైఎస్ఆర్‌సిపి ప్రేరేపిత కుట్రగా ప్రజలు భావిస్తున్నారన్నారు.

టిడిపి మండల కన్వీనర్ మారుతినాయుడు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఆమె తల్లి బండిరు లీలావ తిగాని ఎప్పుడు దేవాలయ సంప్రదాయాలు, పవిత్రతకు కట్టుబడి ఉంటారని శింగనమల ప్రజలకు తెలిసిన సత్యమన్నారు. పూజారిపై రాజకీయ ఒత్తిడి తేవాలని వారు ఎక్కడా ప్రయత్నించ లేదన్నారు. భక్తుల ప్రయోజనాల దృష్ట్యా దేవాలయ పరిపాలనలో పారదర్శకత, శుభ్రత సమానత్వం ఉండా లన్నదే ఎమ్మెల్యే బండారు శ్రావశ్రీ స్పష్టమైన అభిప్రాయం అన్నారు. అనం తరం నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ మాట్లా డుతూ.. తన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు రాజకీయ ఒత్తిడి, దాడి ప్రయత్నాలు అంటూ నిరాధార ఆరోపణలు చేయడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమే తప్పా మరొక్కటి కాదని ఆయన విమర్శించారు. బండారు కుటు ంబం పదవిలోకి రాకముందే ట్రస్టు ద్వారా అనేక సేవా కార్య క్రమాలు చేశారన్నారు. గ్రామస్తులు మధు యాదవ్ మాట్లాడుతూ.. బండారు శ్రావణిశ్రీ ఆమె తల్లి బండారు లీలావతి గత 20 ఏళ్లుగా శింగనమల, మండల వ్యాప్తంగా దేవాల యా ల అభివృద్ధికి భక్తుల సౌకర్యార్థం కోసం నిరంతరం కృషి చేశారని, అందులో కొన్ని శివాలయంలో శివపార్వతి ఉత్సవ విగ్రహాలు చేయించడం, పీర్ల చావిడి నిర్మాణానికి విరాళం అందిం చడం, రుషి సృంగముని కొండపై స్వామి వారి భక్తులకు అన్న పాత్రలు ఇప్పించడం, సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం, శింగనమల చెరువు కట్టపై విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడమే కాకుండా తెప్పోత్సవం కొరకు చెరువులో ఘాట్‌ను ఏర్పాటు చేశారని, ఇవన్నీ కూడా చెప్పుకుంటూ పోతే వారు బండారు నారాయణస్వామి ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అటువంటి వారిపైన నింధలు వేయడం మానుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు సి.వెంకటేష్, ఆయకట్టు సంఘం అధ్యక్షులు బోయ సత్య నారాయణ, ఉల్లికల్లు రంగారెడ్డి, మునీంధ్ర, ఎస్.శంకర్‌నా రాయణ, కాయల సురేష్, రమణాయాదవ్, శివ, పట్నం నగేష్, టిఎస్ఎస్ఎఫ్ బండి పరుశు రామ్, వీరాంజినేయులు, దాల్ వీరనారాయణ, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న ఎపి వైఎస్ఆర్‌సిపి నేతలు

రక్తదానం ప్రాణదానంతో సమానం - జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

అనంతపురం సిటీ, డిసెంబర్ 17 ప్రభాతవార్త

అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తదానం చేయడం వల్ల వారికి ప్రాణదానం చేయడమేనని జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు పేర్కొన్నారు. జెఎన్‌టియుఏ మెకానికల్ విభాగం, ఎన్ఎస్ఎస్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్తంగా మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జెఎన్‌టియుఏ విసి సుదర్శ న్‌రావు హాజరై రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు మాటాడుతూ.. ప్రమాద ఘటనల్లో గాయపడ్డవారికే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వారికి లాంటి బ్లడ్‌క్యాం పుల ద్వారా సేకరించిన రక్తం ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు రక్తదానం పట్ల అవగాహన పెంచుకుని అవసరమైన వారికి రక్తదానాన్ని సామాజిక బాధ్యతగా చేస్తుండాలని సూచించారు. రిజిస్ట్రార్ కృష్ణయ్య మాట్లాడు తూ.. విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయని కొనియాడారు. అనంతపురం రక్తదానానికి చిరునామాగా నిలుస్తుండడం స్వాగతించ దగ్గ అంశమన్నారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంతోపాటు ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి, మెకానికల్ విభాగం హెచ్ఓడి, ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కళ్యాణి రాధ, పిఆర్ఓ ఓం ప్రకాష్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు లక్ష్మి ప్రసాద్, రమేష్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలను అభినందిస్తున్న జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

ఆలూరుకోనలో ధనుర్మాసం పూజలు

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోనలో ధనుర్మాసం పూజలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా బుధవారం శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథ స్వామికి ఉదయం అర్చకులు సుబ్బారావు, రంగనాథశర్మ, ఇంద్రకుమార్ శర్మలు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయి బాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. దీపకాంతుల నడుమ స్వామివారు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజినేయులు, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

శ్రీరంగనాథస్వామిని అలంకరించిన దృశ్యం

ఆర్‌సిడిఎస్ నగర అధ్యక్షునిగా దంపెట్ల జనార్ధన్‌రెడ్డిని నియామకం



ఆర్‌సిడిఎస్ నగరాధ్యక్షునిగా దంపెట్ల జనార్ధన్‌రెడ్డి నియామకం

అనంతపురం సిటీ, డిసెంబర్ 17 ప్రభాతవార్త

.రెడ్డి కమ్యునిటీ డెవలప్‌మెంట్ సొసైటీ (ఆర్‌సిడిఎస్) నగర అధ్యక్షునిగా దంపెట్ల జనార్ధన్‌రెడ్డిని నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కోనా రాజారెడ్డి పేర్కొన్నారు. అనంతపురం నగరంలో రెడ్డి సమాజం సమస్యల పరిష్కారంతోపాటు సేవా భావంతో పలు కార్యక్రమాలు చేపడుతున్న దంపెట్ల జనార్ధన్‌రెడ్డి సేవలను గుర్తించి ఆర్‌సిడిఎస్ పట్టణ అధ్యక్షునిగా నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. నగరంలోని రెడ్డి యువతను ఉద్యోగ, వ్యాపార సామాజిక సేవకులను ఐక్యం చేసి ఆర్‌సిడిఎస్ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా దంపెట్ల జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనను సంఘం నేతలు సన్మానించారు.

అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోలార్ హాట్ వాటర్ సిస్టం ఏర్పాటు

సోలార్ సిస్టంను ఏర్పాటు చేసిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం ఆలూరుకోనలో అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోలార్ హాట్ వాటర్ సిస్టంను ఏర్పాటు చేశారు. భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్న ఆలూరుకోన శ్రీరంగనాథస్వామి దేవస్థానానికి మన రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటుంటారు. అలాగే పలువురు భక్తులు వసతిగదుల్లో కుటుంబసమేతంగా రాత్రిపూట నిద్ర చేస్తుంటారు. ఉదయం స్నానాలు అచరించడానికి భక్తులు, పిల్లలకు వేడినీటి సౌకర్యం లేకపోవడంతో చల్లనీటితోనే స్నానాలు చేయాల్సి వచ్చేది. దీంతో భక్తుల సౌకర్యార్థం అభయ ఫౌండేషన్ వారు పుట్టపర్తి శ్రీసత్యసాయిబాబా శతజయంతిని పురస్కరించుకుని ఆలూరుకోనలోని ఒకటవ కల్యాణమండపపై సోలార్ హాట్ వాటర్ సిస్టంను ఏర్పాటు చేశారు. సోలార్ హాట్ వాటర్ సిస్టంను ఏర్పాటు చేయడం పట్ల ఇలయ ఇఒ రామాంజనేయులు, చైర్మన్ ఓగేటి రంగనాయకులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతిభ చూపిన తాడిపత్రి క్రీడాకారులు

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల్ జిల్లా గద్వాల్‌లోని బ